18వ వసంతంలోకి

# సూర్య

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 10 ఫిబ్రవరి 2025 : పేజీలు 8

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండలం, సిబ్యాల మల్లాయకుంటపల్లె మల్లేశ్వరుని ఆలయానికి రోడ్డు నిర్మించేందుకు మంత్రి ఆదివారం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మల్లాయకుంటపల్లెలోని మల్లేశ్వరుని ఆలయానికి సిమెంటు రోడ్డు నిర్మించేందుకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముక్కావారి చల్లని "చూపు"



-ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అద్భుత స్పందన

-వేలాది మందికి కంటి వైద్య పరీక్షలు -భారీగా హాజరైన ప్రజలు

-దగ్గరుండి వైద్య సేవలను పరిశీలించిన ముక్కా కుటుంబం

-ప్రజాసేవ చేయడం మా అదృష్టమంటున్న ముక్కా రూపానంద రెడ్డి

-మహిళలను ఆత్మీయంగా ఆదరించిన ముక్కా వరలక్ష్మి

-యువతతో మమేకమై దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించిన విశాల్ రెడ్డి, వికాస్ రెడ్డి

-ప్రజాసేవే లక్ష్యం అంటున్న రూపానంద రెడ్డి

రాజకీయం, సేవా తత్వం కలిస్తే ఎలా ఉంటుందో ఆదివారం పుల్లంపేట మండల కేంద్రంలో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం చూస్తే అర్థమవుతుంది. అరవింద కంటి వైద్యశాల, జిల్లా అధికారులు సహకారంతో రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ రెడ్డి నిర్వహిస్తున్న ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుల్లంపేట మండల కేంద్రంలోని ఎస్‌బివి డి పాఠశాల మైదానంలో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం సూపర్ సక్సెస్ అయింది. అది ఎంతలా అంటే గతంలో పుల్లంపేట మండలంలో కనీవినీ ఎరగని రీతిలో ఈ వైద్య శిబిరం కి అద్భుతమైన స్పందన లభించడం. ఆదివారం నాడు పుల్లంపేటలో నిర్వహించిన ఈ నేత్ర వైద్య శిబిరం విజయవంతం అవ్వడానికి ముక్కా కుటుంబం శక్తి వంచన లేకుండా కృషి చేసిందని చెప్పాలి. ఎస్ బి వి డి పాఠశాలల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇక్కడికి వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం రుచికరమైన భోజనం తో పాటు అన్ని వసతులు కల్పించడం గమనార్హం.

వివరాలు 2లో...







## మైనార్టీల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

-రాజంపేట అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటా,,,

-పల్లె పండుగ ద్వారా గ్రామాలకు మౌలిక వసతులు,,,

-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మైనార్టీల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం పెద్దకారం పల్లె గ్రామపంచాయతీ, మన్నూరు ఈద్గా నందు పర్యటిస్తూ సీ.సీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ అధికారులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చంద్రబాబునాయుడు సారథ్యంలో మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతినిత్యం వారి సంక్షేమానికి, వారి శ్రేయస్సుకు చిత్తశుద్ధితో పనిచేస్తుందని,ప్రభుత్వ పథకాలతో పాటు వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగయ్యేందుకు ప్రభుత్వం తరఫున అనేక సంక్షేమ పథకాలు, చేయూత అందిస్తున్నారని, రాజంపేట నియోజకవర్గం మైనార్టీలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ప్రతి పల్లెను అభివృద్ధి చేసే బాధ్యత కూటమి



మిగతా 2లో

## ఇచ్చిన మాట నిలుపుకొన్నాం

-తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తాం

-వై.జి సోదరుల కోవర్టు రాజకీయం

**కురబలకోట, మేజర్ న్యూస్ :** వైస్సార్సీపీ అధికార సమయంలో వై.జి సోదరులు ఒకరు కురబలకోట మండల టీడీపీ అధ్యక్షులు,మరొకరు క్లస్టర్ ఇంచార్జి ఎమ్మెల్యేకి ఇచ్చినమాట నిలుపు కున్నామని,తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేస్తామని హామీ ఇచ్చినట్లు పలువులు టీడీపీ నాయకుల, ప్రజల పుకార్లు నియోజకవర్గంలో షికార్లు చేస్తున్నాయి. అందుకు వారి వ్యవహారశైలి వారు ఆడుతున్న నాటకాలే నిదర్శనంగా ఉంటున్నాయి. టీడీపీ

మిగతా 2లో





## ముగిసిన ఎస్ ఏ ల్ సి స్త్రీల మహా సమాజం



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్: తిరుపతి జిల్లాలోని నాయుడుపేటలో గత మూడు రోజులుగా ఎస్ ఏ ఎల్ సి 82వ స్త్రీల మహా సమాజం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయురాలు మేరి గ్లోరియా శ్రీమతి శాంతమ్మ థామస్, ఫాస్టర్ అమ్మ టి మంజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాలెం మేరీ, రాణి సంయుక్త, కళ్యాణి, సుకేశిని, పి జ్యోతి, వినోలియా, ఎమ్మీలీయమ్మ, రచన, సంపూర్ణమ్మ,మరి కొందరు మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కడప- చెన్నై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### -ఆర్టీసీ బస్సును ఢీ కున్న కంటైనర్ లారీ





సిద్ధవటం మేజర్ న్యూస్: మండలంలోని కనుములోపల్లి వద్ద కడప- చెన్నై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి కడపకు వస్తున్న ఆర్టీసీ డీలక్స్ బస్సును కడప నుంచి తమిళనాడుకు వెళ్తున్న కంటైనర్ లారీ ఢీకుంది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణీకులకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పెను ప్రమాదం తృటిలో తప్పింది. స్వల్పంగా గాయపడిన వారిని 108 వాహనంలో కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సిద్దవటం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ అంతరాయం వాటిల్లకుండా చర్యలు చేపట్టారు.

## మైనార్టీల సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం



**(మొదటి పేజీ తరువాయి)**ప్రభుత్వం తరపున తీసుకుంటున్నామని, వైసిపి పాలనలో అభివృద్ధికి నోచుకోని రాజంపేటను అభివృద్ధి దిశగా నడిపించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అబుబకర్ ,కౌన్సిలర్స్ మిరియాల చెంగమ్మ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయ దేవి,



ముళ్ళగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ మైనారిటీ సీనియర్ నాయకులు గగ్గుటూరి ఖాదర్ భాషా,మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్కే కరీమ్,పార్లమెంట్ అధికార ప్రతినిధి జగదాభి పాండురాజు,సింగన పరుశురాం నాయుడు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు,తెలుగు యువత పట్టణ ప్రధాన కార్యదర్శి సుహేల్, తుపాకుల భాషా,షేక్ జిలాని భాషా,తుపాకుల రసూల్,పట్టణ యువ నాయకుడు తేజాల ఆనంద్,మసీద్ అధ్యక్షులు షేక్ ఖాదర్బాషా,షేక్ జిలాని భాష, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలుపుకొన్నాం

**(మొదటి పేజీ తరువాయి)**పార్టీలో ఉంటూ శకుని రాజకీయాలు చేసి టీడీపీ ఓతమికి పరోక్షంగా సహాయ సహకారాలు చేస్తున్నారని ప్రజలు,తెలుగుదేశం పార్టీ నాయకులూ బహిరంగంగా చెప్పుకోవడం ప్రజలను,తెలుగుదేశంపార్టీఎ కార్యకర్తలను విస్మయానికి గురిచేస్తోంది. ఆపార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారిపనులకోసం,చేసిన పనుల బిల్లులకోసం,మరీముఖ్యంగా ఎం.పి.టి.సి పదవికోసం తెలుగుదేశం పార్టీని వైసీపీ కి తాకట్టు పెట్టారని అల్లాంటివారే ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో అన్ని తామే అన్నట్లు వ్యవహరిస్తుండటం ఎంతవరకూ సమంజసమని నాయకులు విస్తుపోతున్నారు.పార్టీ ఏమైతే మాకేంటి మేము బాగుంటే చాలన్నట్లు వ్యవహరిస్తున్నారంటున్నారు. అన్నదమ్ములిద్దరూ పైకి ఒకరికొకరు పడినట్లు వ్యవరిస్తూ పంచుకుందాం దోచుకుందాం అన్నట్లు నడుచుకుంటున్నారు.ఒకరేమో ముడివేడు పోలీస్ స్టేషన్లో మూడు పంచాయతీలు ఆరు సెట్టిల్ మెంట్లుగా దోచుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు.ఇంకొకరేమో నియోజక వర్గంలోని ప్రతి దాన్ని అమ్ముకొంటూ సొమ్ముచేసుకొంటున్నారని నాయకులే బహిరంగంగా చెప్పడం వింతగా ఉంటోంది.నియోకజక వర్గంలో టీడీపీని వర్గాలుగా చీల్చి అన్ని వర్గాల్లోనా,రాజకీయ పార్టీల్లోనా మేమె అన్నట్లు వ్యవహరిస్తున్నారు.పార్టీ ఏదైనా మేము బాగుండాలి ఏ పార్టీ ఏమైతే మాకేంటి అన్నట్లు ఉంటున్నారు.నియోజకవర్గంలో వీరు అన్ని అమ్ముకొంటున్నారని ఇందుకు తంబల్లిపల్లి మందడలంలో లో వెలువడిన ఆడియోనే నిదర్శనం అంటున్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యకార్యక్రమానికి కురబలకోట మండలంలోని నందిరెడ్డిగారి పల్లి కి చెందిన వైసీపీ నాయకులవద్ద,మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి అంగళ్లులో చంద్రబాబు నాయుడు పై రాళ్లు వేసిన వైసీపీ నాయకుల వద్ద నిధులను వసూలు చెయ్యడం టీడీపీ నాయకుల నిరసనకు దారి తీసింది.అంతేకాక నియోజకవర్గంలో మినీగోకులాలను,రేషన్ షాపులను,నీటిసంఘాలను,బీసీ కార్పొరేషన్ రుణాలను,ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లను,సంఘమిత్రలను,వైసీపీ నాయకులకు అమ్ముకున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది.దీనికి తగ్గ ఆధారాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.మండలంలో రేషన్ షాపుల్లో రిజర్వేషన్లు మార్చి సొమ్ము చేసుకున్నారు.ఏది ఏమైనా వీళ్ళు పార్టీ కంటే పైసలకే ప్రాధాన్యం ఇస్తారని నాయకులూ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీరు నియోజక వర్గంలో పార్టీ మనుగడకంటే ముంచడానికే ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు.



# ముక్కా వారి చల్లని "చూపు"

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్బీ ముక్కా వారి చల్లని చూపు అని పుల్లంపేట మండలంలో ఉచిత నేత్ర వైద్య శిబిరానికి వచ్చినవారు మాట్లాడుకుంటున్నారు. మరి చల్లని చూపు అంటే ఏమిటో అనుకునేరు . అదేనండి మానవ శరీరంలో మనకు అత్యంత ముఖ్యమైన కళ్ళకు సంబంధించి సమస్యలను పరిష్కరిస్తూ వారికి మంచి చూపును అందించే మంచి ఉద్దేశంతో ముక్కా కుటుంబం కలసికట్టుగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వసతులు చూసి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలు మాట్లాడుకుంటున్న మాటే ముక్క వారి చల్లని" చూపు". ఆదివారం నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి దాదాపు 3,000 మంది హాజరవ్వడమే కాకుండా, భారీగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి వెంటనే బస్సులు ఏర్పాటు చేసి వారికి ఆపరేషన్ చేసేందుకు అన్ని వసతులు దగ్గరుండి చూసుకున్న ముక్క కుటుంబానికి ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా ఈ వైద్య శిబిరంలో వృద్ధులు, వికలాంగులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై వైద్యుల వద్ద తమ సమస్యను తెలియజేసి వైద్య సేవలు పొందారు. వైద్య శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి భోజన సదుపాయంతో పాటు వారికి కావలసిన వైద్య సదుపాయాలు కల్పించడంలో ముక్కా ఫౌండేషన్ సూపర్ సక్సెస్ అయింది.

**భారీగా హాజరైన ప్రజలు,,**

పుల్లంపేటలో ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి భారీగా ప్రజలు నియోజకవర్గ వ్యాప్తంగా హాజరయ్యారు. వచ్చిన ప్రతి ఒక్కరికి కౌంటర్లు ఏర్పాటు చేసి ఓపి ద్వారా వారి సమస్యను గుర్తించి వారికి కావలసిన వైద్యం అందించారు. ఎంతో ఓపికగా ప్రజలకు కావలసిన వైద్యాన్ని ముక్కా టీం దగ్గరుండి అందించింది. ఆపరేషన్ అవసరమైన వారికి వారి కుటుంబ సభ్యులు అనుమతితో ఆపరేషన్ కు తరలించారు. వేలాదిగా హాజరైన ప్రజలకు ఇటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి వైద్య శిబిరాన్ని అద్భుతంగా నిర్వహించారు.



**దగ్గరుండి పర్యవేక్షించిన ముక్కా కుటుంబం,,,**

పుల్లంపేటలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ముక్కా కుటుంబ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు. ముఖ్యంగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలను పలకరిస్తూ, నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన నాయకులతో కలిసి వైద్య శిబిరంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దగ్గరుండి పర్యవేక్షించారు. అలాగే ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి వైద్య శిబిరానికి విచ్చేసిన మహిళలకు దగ్గరుండి దిశా నిర్దేశం చేస్తూ వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తూ, మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందేలా దగ్గరుండి పర్యవేక్షించారు. ఇక వైద్య శిబిరం ఏర్పాటు దగ్గర నుండి, శిబిరానికి వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ప్రతి ఒక్కరికి ప్రశాంత వాతావరణంలో వైద్య సేవలు అందేలా ముక్కారూపానంద రెడ్డి కుమారులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, ముక్కా విశాల్ రెడ్డి దగ్గరుండి ఏర్పాట్లను చక్కదిద్దారు. ఇక ముక్కా కుటుంబానికి సంబంధించి బంధుమిత్రులతో పాటు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, ముక్కా ఫౌండేషన్ సభ్యులు కలసికట్టుగా పనిచేసి వైద్య శిబిరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భారీ కార్యక్రమాన్ని ఎంతో సులువుగా సునాయసంగా విజయవంతం చేశారు. మొత్తానికి ముక్కా వారి చల్లని చూపు కార్యక్రమం భారీగా విజయవంతమైంది.



**ముక్కా కుటుంబానికి రుణపడి ఉంటాం,,,**

తమకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ముక్కా కుటుంబానికి రుణపడి ఉంటామని, సొంత కుటుంబ సభ్యులే డబ్బు ఖర్చవుతుందని తమకు వైద్యం చేయించడానికి వెనకాడుతున్న రోజుల్లో కడుపునిండా భోజనం పెట్టి, మంచి వైద్యుల చేత వైద్య సేవలు అందిస్తున్న ముక్కా కుటుంబ సభ్యులకు రుణపడి ఉంటామని వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమకు వైద్య పరీక్షలు చేయడమే కాకుండా ఆపరేషన్ అవసరమైన వారికి దగ్గరుండి ధైర్యం చెప్పి మరి పంపిస్తున్న వారి సేవా గుణాన్ని అభినందిస్తున్నామని, రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాలలోనూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న ముక్కా ఫౌండేషన్ అధినేతలకు భగవంతుడు చల్లని చూపులు అందించాలని వైద్యానికి వచ్చిన ప్రజలు ఆకాంక్షించారు.

### ముక్కా రూపానంద రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స సూపర్ సక్సెస్



పుల్లంపేట మండలంలో స్థానిక ఎస్. బి. వి.డి సభా జూనియర్ కాలేజ్ ఆవరణలో అరవింద్ కంటి ఆసుపత్రి తిరుపతి వారి ఆధ్వర్యంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, మరియు రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా దాదాపు 3 వేల మందికి బ్రహ్మాండమైన భోజన సౌకర్యాలతో 3000 మంది పేషెంట్లకు ఓ.పి ఇచ్చి దాదాపు300 మందికి పైగా కంటి ఆపరేషన్ కు ఎంపిక చేయడం జరిగింది. ఇక్కడికి వచ్చిన పేషెంట్లకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు పుల్లంపేట ప్రజలందరూ చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో ఎప్పుడూ ఇంత పెద్ద ఉచితంగా నేత్ర శిబిరాన్ని ఏర్పాటు చేయలేదని తెలిపారు. పుల్లంపేట మండల ప్రజలమీద ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నటువంటి ముక్కారూపానంద రెడ్డి గారికి, అలాగే మంచి భోజన సౌకర్యాలు కల్పించినటువంటి ముక్కా వరలక్ష్మి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముక్కా విశాల్ రెడ్డి, ముక్కాసాయి వికాస్ రెడ్డి, శిరీష రెడ్డి, రైల్వేకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పోలీ జగదీశ్వర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ సుండు ఈశ్వర్ నాయుడు ముద్దా గంగిరెడ్డి,భీముశేఖర్ రెడ్డి, కేసినేని నారాయణ నాయుడు, దేవరకొండ నర్సింహులు, వెంకటసుబ్బయ్య యాదవ్,పోలు ప్రేమ కుమార్,జనసేన నాయకులు జోగినేని మణి, పసుపులేటి వెంకటరమణ, కొండేటి చెంగయ్య, కుప్పాల మల్లి మరియు పుల్లంపేట మండల ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల తగుజాగ్రత్తలు పాటించాలి

– ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు రోడ్డులో గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదివారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు.ఆడవాళ్లు రుతుక్రమంలో ఏవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలి.ఎలాంటి శానిటరీ పాడ్స్ వాడాలి.దానివల్ల క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మిస్టర్ ఎం.అనంత్ మరియు మిస్టర్స్ జయశ్రీ అనంత్ సోషల్ ఎంటర్ప్రినర్స్ ఫ్రమ్ ఫెమినైన్ సోషల్ఆర్గనైజేషన్ పాల్గొని లేడీస్ ఫ్యాకల్టీ గర్ల్స్ స్టూడెంట్‌కు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో కళాశాలడైరెక్టర్ డాక్టర్ఎస్.రామలి ంగారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు ఇతర విభాగాల లేడీస్ ఫ్యాకల్టీ ఉమెన్ ఎంపవర్ మెంట్ సెల్ గర్ల్స్ స్టూడెంట్స్ ఇందులో పాల్గొన్నారు.

## 13న శ్రీ నిత్య పూజ స్వామి మహా శివరాత్రి తలనీలాల వేలంపాట

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** ఈనెల 13వ తేదీన శ్రీ నిత్య పూజ స్వామి మహాశివరాత్రి తలనీలాలవేలంపాటనునిర్వహించు నున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మోహన్ రెడ్డి తెలిపారు.కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన మహాశివరాత్రి సందర్భంగా(25.02.2025నుండి 27.02.2025వరకుఅనగా3రోజులకుగాను) భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు వేలం పాట ఈనెల 8వ తేదీశని వారం ఉదయం 11:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో జరగవలసిన బహిరంగవేలంపాటకొన్నిఅనివారేమైనా కార ణాలవల్లవాయిదాపడినదిఅనిఆలయ కార్య నిర్వాహణాధికారిమోహన్‌రెడ్డి తెలియజేశారు.

## క్రికెట్ టోర్నీ విజేతగా ఆవిర్భవించిన సునీల్ లెవెల్స్



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఏ.కే.ఎస్ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఫైనల్లో గౌతమ్ లెవెల్స్ టీంపై సునీల్ లెవెల్స్ టీం విజయం సాధించింది.ఇందులో భాగంగా ఏకేఎస్ జూలర్స్ వారు విజేతలకు 50 వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా సునీల్ లెవెల్స్ టీం సభ్యులు మాట్లాడుతూ సెమీస్ నుంచి హోరాహోరీగా పోటీ ఉన్నప్పటికీ ఎటువంటి ఇబ్బంది పడకుండా గౌతమ్ లవర్స్ టీం చేసిన 73 పరుగులు లక్ష్యాన్ని చేదించేందుకు సునీల్ టీం బరిలోకి దిగగా మొదటి ఓవరులోనే మూడు వికెట్లు నష్టపోయినప్పటికీ ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా సునీల్ లెవెల్స్ టీం విజయం సాధించిఆవిర్భవించింది.టోర్నమెంట్‌నిర్వహించిన ఏకేఎస్ జ్యువెలర్స్ వారికి సునీల్ లెవెల్స్ టీం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్‌బివిడి ఆధ్వర్యంలో ముక్కా రూపానంద రెడ్డికి సన్మానం



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ తరపున పుల్లంపేట ఎస్ బి వీడి కళాశాల సముదాయంలో ఆదివారం నాడు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరె డ్డి మరియు ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి అలాగే రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను ఎస్ బి వి డ కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ నూకల శ్రీరాములు, ప్రిన్సిపల్ బాలాజీరాజు,ఈసీమెంబర్‌బి.వి.శివఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఉచిత వైద్య శిబిరాన్ని తమ కళాశాల ఆవరణంలో నిర్వహించడం పట్ల చాలా ఆనందంగా ఉందని, ప్రజా సేవకు ముందుండే రూపానంద రెడ్డి లాంటి వారినీ కళాశాల తరపున సన్మానించుకోవడం తమ అదృష్టమని, భవిష్యత్తులోఎటువంటికార్యక్రమాలునిర్వహించేందుకు,ఆతిథ్యం ఇచ్చేందుకుతమ కళాశాల ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని వారు తెలియజేశారు.

## వైద్య శిబిరంలో విద్యార్థుల సేవలు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల కేంద్రంలో ముక్కా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం సూపర్ సక్సెస్ రావడానికి నిర్వాహకుల పాత్ర ఎంత ఉంది. అయితే నిర్వాహకులకు వెన్నుదన్నుగా నిలిచి వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి సేవలు అందించిన ఎస్బివిడి విద్యాసంస్థల విద్యార్థులు అందరి నుండిఅభినందనలుపొందారు.విద్యార్థులుచేసినసేవలకు ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా విశాల్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులనుసేవా కార్యక్రమాలలో పాల్గొనేలా చెయ్యడం చాలాఆనందంగాఉందని,భవిష్యత్‌లోకూడా విద్యార్థులు సేవా కార్యక్రమం లోపాల్గొంటేసమాజంపై అవగాహన ఉంటుందని ఆయన తెలియజేశారు.

## నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం



**నందలూరు మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ డిల్లిలో సాధించిన ఘన విజయంకి నంద లూరు బిజెపి సీనియర్ పోతురాజు మస్తానయ్య, గోపీనేని హిమగిరి నాథ్ ఆధ్వర్యంలో మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా నాగోతు రమేష్ నాయుడు పాల్గొన్నారు. మండలంలోని కూటమి నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒక్కో రాష్ట్రంలో విజయం సాధిస్తూ ముందుకు పోతూ ఉందని అన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు నీరాజనం పడుతున్నారు. దేశంలోనే అతిపెద్ద పార్టీగా త్వరలోనే బిజెపి అవతరిస్తుందని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలకు దీటుగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న ప్రజా రంజక కార్యక్రమాలు తో దేశంలోని అన్ని రకాల ప్రజలకు సదుపాయాలను కల్పించడంలో తనదైన పాత్రను కనపరుస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. రానున్న ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో కూడా బిజెపి జెండాను ఎగరవేసేందుకు ఇక్కడ నాయకులతో కలిసి ముందుకు పోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు షబ్బీర్ అహ్మద్, కృష్ణ యాదవ్, ఎం రమణయ్య ,నరేంద్ర రాజు, జై కుమార్ రెడ్డి , టిడిపి నాయకులు నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, కుర్రామణి యాదవ్, విశ్వనాధ్ జనసేన నాయకులు కొట్టే శ్రీహరి, వాసు మరియు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఏఏఏ రేటింగ్

– హర్షం వ్యక్తం చేసిన కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** ఇంజనీరింగ్ విద్యలో నూతన ఒరవడిని సృష్టిస్తున్న అంగళ్లు వద్దగల మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ మిట్స్ కళాశాలకు జాతీయ స్థాయిలో టాప్ 20 కళాశాలగా ఏఏఏ రేటింగ్ లభించిందని ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. జాతీయస్థాయిలో ఎన్.పీ.టి.ఈ.ఎల్ వారు ఆన్లైన్ లో జులై – డిసెంబర్ 2024 సెషనులో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 7480 సర్టిఫికెట్ కోర్సులకు హాజరు కాగా అందులో 5734 ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎన్.పీ.టీ.ఈ.ఎల్ సర్టిఫికెట్లను పొందడమే కాక,90 మందికి గోల్డ్ రేటింగ్,సిల్వర్ 1024 మరియు ఎలైట్ 2765కి లభించిందని అంతే కాకుండా కళాశాలకు ఏఏఏ రేటింగ్ తోపాటు టాప్ 20లో మిట్స్ కళాశాల 12వ ర్యాంకుగా గుర్తింపును అందించినట్లు ఆయన అన్నారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ మద్రాసులో జరిగిన అవార్డుల కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ పృథ్వీ రాజన్ ఈ అవార్డును అందుకున్నట్లు ఆయన అన్నారు. కళాశాలకు ఎన్.పీ.టీ.ఈ.ఎల్ వారు అందించిన ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు మరియు అధ్యాపకులు చేసిన కృషికి కలశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి విద్యార్థులు అధ్యాపకులు చేసిన కృషికిగాను మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కృతజ్ఞతలు తెలిపారు.

## కవికి సన్మానం

నా రాయల సీమ రతనాల సీమ...పద్య గానం...

జలకనూరి మురళీధర్ రాజు

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా రచయితల సంఘం పిలుపుమేరకు "వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం–రాయలసీమ భాగస్వామ్యం " సాహిత్య, సంస్కృతిలో రాయలసీమ వైభవం (, రాయలసీమ ,కవులు, భాషా,యాస, పండుగలు ఆచార వ్యవహారాలు శాసనాలు, స్వాతంత్ర సమరయోధులు కళాకారులు, శ్రామిక జీవనం) ,గురించి కడప శంకరాపురం ఐ.యం.ఏ. హాలులో రెండు రోజులు (ఫిబ్రవరి 8,9తేదీలలో)గా జరిగిన కవి సమ్మేళనంలో రాయల సీమ కవులు ,శ్రీ కృష్ణ దేవరాయలు, అల్లసాని పెద్దన, నాచన సోమన, అన్నమయ్య, వేమన, వీరబ్రహ్మం, మొదలగు వారిపై ఆట వెలది, కందము,సీస పద్యాలను రచించి, తన గానాన్ని వినిపించడం జరిగినది.ఇందుకుగాను నిర్వాహకులు ,కవులు జింకా సుబ్రమణ్యం, అధ్యక్షులు మూల మల్లికార్జురెడ్డి, ఆచార్య వెలుగొంద నిత్యానందరావు, గానుగ పెంట హనుమంతరావు చేత శాలువాతో ప్రశంసా పత్రాన్ని జ్ఞాపికనుఅందచేశారు.



## కడపలో ఘన సత్కారం అందుకున్న గంగనపల్లి వెంకటరమణ

**నందలూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణ ఆదివారం కడపలో ఘన సన్మానం అందుకున్నారు. "వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం – రాయలసీమభాగస్వామ్యం" అనే పేరుతో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న రెండవ సాహిత్య సాంస్కృతిక మహాసభలలో గంగనపల్లి వెంకటరమణ పాల్గొని కవితా గానం చేశారు."మన రాయలసీమ చరిత" అనే శీర్షికతో ఆయన రచించిన పద్య కవితలను సభాముఖంగా వినిపించారు.కార్యక్రమ నిర్వాహ కులు డాక్టర్ మూల మల్లికార్జున రెడ్డి, ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, ప్రముఖ అవధాని ఆముదాల మురళి, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెల్దండ నిత్యానందరావు, కవితా విద్యా సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు అలపర్తి పిచ్చయ్య చౌదరి, డాక్టర్ చింతకుంట శివారెడ్డి, భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, అధికార భాషాసంఘంపూర్వసభ్యులుడాక్టర్‌తవ్వా వెంకటయ్య, డాక్టర్‌జి.వి.సాయిప్రసాద్,డాక్టర్ భూమిరెడ్డి స్వరూప రాణి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వర చారి తదితరుల చేతుల మీదుగా ఆయన శాలువా, జ్ఞాపిక, ప్రశంశాపత్రాలనుఅందుకున్నారు.ఈసందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయురాలుజయలలిత కుమారి, ఉపాధ్యాయినీఉపాధ్యాయులుఆయనను అభినందించారు.



కడపలో సత్కారం అందుకుంటున్న తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణ...

# ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం దృశ్యమాలిక



# ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

కమలాపురం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే బాబు మాదిగ తెలిపారు ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎం ఈ ఎఫ్ నియోజకవర్గ స్థాయి సమావేశం ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఈఎఫ్ జాతీయ రాష్ట్ర కమిటీల ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గ ఎంఈఎఫ్ నూతన కమిటీ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు తెలంగాణలో ఎస్సీ వర్గ వర్గీకరణ చేపట్టడాన్ని స్వాగతిస్తున్నామని అలాగే ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజాన్ మిశ్రా నివేదికను త్వరితగతిన తెప్పించుకొని ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎంఈఎఫ్ గౌరవాధ్యక్షులుగా ఆర్. గాంగేయుడు, ముఖ్య సలహాదారులుగా కె. రామాంజనేయులు, అధ్యక్షులుగా దాసరి వెంకటరమణ, ఉపాధ్యక్షులుగా సి వెంకటేష్, సి. చేంద్రాయుడు, ప్రధాన కార్యదర్శిగా సి. ఓబులేసు, సహాయ కార్యదర్శులుగా జె. బాల ఓబయ్య, బి. వెంకట రమణ, కోశాధికారిగా యన్. వెంకట




వరప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎస్ గంగాధర్, ఎం.సి. శివ, పి. మనోహర్, పి. సునీత, ఆర్. నాగసింహ, చంద్ర తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లగాల్ల వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి భాస్కరరావు, ఎమ్మార్పీఎస్ మరియు , ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఏరువ పెద్దయ్య స్వామి ఆరుణాల ఉత్సవాలు



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని పాత రామాపురంలోని సగి లేరు ఒడ్డున వెలసిన ఉన్న శ్రీ ఏరో పెద్దయ్య పెద్దయ్య స్వామి ఆలయంలో తిరుణాల మహో త్సవం సోమవారం నుండి ప్రారంభంచేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కుమారుడు పోతులూరయ్య స్వామి ప్రియ శిష్యుడుగా గుర్తింప బడిన" పెద్దయ్య స్వామి " జీవసముడి అయన అప్పటి నుండి నేటి వరకు ప్రతి ఏటా కుంటూ స్థానికులు, భక్తులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలు వార్షికోత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ : నేడు సోమవారం ఉదయం ఏడు గంటలకు గణపతి పు నవగ్రహ ఆరాధన, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం , రాత్రి నాటకం" సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారుని ఆలయ పీఠాది పతి యేరువ చిన్న పెద్దయ్యి వివరించారు. అదేవిధంగా 11 వ తేదీ మంగళవారం తెల్లవారు జామున కలశం, ఊరేగింపు ఉంటుందని వివరించారు. శ్రీశ్రీశ్రీ ఈశ్వర తాళ పత్రి గ్రంధాలు భక్తుల సందర్శనార్థం ప్రదర్శించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ తిరుగాల మహోత్సా రాష్ట్ర పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# మూడ విశ్వాసాల నిరోధక చట్టం చేయాలి

## సీనియర్ కమ్యూనిస్టు నాయకులు సావంత్ సుధాకర్

కడప సిటీ, మేజర్‌న్యూస్: కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న పాలకవర్గాలు మూఢవిశ్వాసాలను రోజురోజుకు పెంచి పోషించే విధంగా ఉన్నాయని తక్షణమే వాటిని అరికట్టి మూడవిశ్వాసాల నిరోధక చట్టం చేయాలని సీనియర్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు సావంత్ సుధాకర్ తెలిపారు ఆదివారం చారువాక ఆశ్రమం నందు జాతీయ నాస్తిక మేళా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో సైన్స్ భౌతిక శాస్త్రాన్ని క్రమంగా పాలకవర్గాలు బలహీనపరిచే కుట్ర చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో చైనా జపాన్ జర్మనీ లాంటి దేశాలు దూసుకుపోతున్నాయని భారత దేశంలో కులం మతం మూడవిశ్వాసాల చుట్టూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు ఇటీవల కాలంలో కుంభమేళాలో పెద్ద ఎత్తున కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వహించిందని అందులో తొక్కి సలాట్లో చనిపోయారని పాలకులకు ఏమాత్రం ఇవి పట్టడం లేదని ఆయన




ఆవేదన వ్యక్తం చేశారు సైన్స్ ను పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు రోజువారి పాఠ్యాంశాల్లో శిక్షణ ఇవ్వాలని ఆయన కోరారు

# రాష్ట్ర ముస్లిం మైనార్టీ శాఖ మంత్రి ఎస్.యం.డీ ఫరూఖ్‌ను కలిసిన ఈ.తంబళ్లపల్లె టిడిపి నాయకులు



కలసపాడు, మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గ టీడీపీ సమన్వయ కర్త రితీష్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ మంత్రి ఎస్ ఎం డీ ఫరూక్ గారిని అదివారం బద్వేలు టిడిపి యువనేత రితీష్ కుమార్ రెడ్డి నాయకులు ఈ తంబళ్లపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మహబూబ్ బాషా షాదీఖానా మంజూరు చేయవలసిందిగా రిక్వెస్ట్ చేసారు. మంత్రి సానుకులంగా స్పందించారని ముస్లిం మైనార్టీల కోసం తప్పని సరిగా ఏర్పాటు చేయిస్తామని మంత్రి హామీఇచ్చారని వారు తెలిపారు .కార్యక్రమంలో ఎగువ తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమా మహేశ్వర్ రెడ్డి,వెంకట రెడ్డి,కిరణ్‌తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బాండెడ్ లేబర్ నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని పలుచోట్ల న్యాయ విజ్ఞాన సదస్సులు




కడప, మేజర్‌న్యూస్ : కడప ఇండస్ట్రియల్ ఎస్టేట్ నందు గల ఆర్కే విండోస్ సొల్యూషన్ నందు, దివిజ పాలిమర్స్ నందు, చౌడేశ్వరి పార్కింగ్ టైల్స్ ఇండస్ట్రీస్ నందు, సరోజినీ నగర్ నందు గల బ్రిక్స్ ఇండస్ట్రీ నందు, జ్యోతి కెమికల్స్ సమీపమున గల కన్స్ట్రక్షన్ వర్కర్స్‌కు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ గారు బాండెడ్ లేబర్ నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు లు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాండెడ్ లేబర్ నిర్మూలన దినం ప్రాముఖ్యతను తెలియజేశారు, బాండెడ్ లేబర్ యాక్ట్: 1976లో భారతదేశంలో బాండెడ్ లేబర్ సిస్టమ్‌ను రద్దు చేయడానికి "ది బాండెడ్ లేబర్ సిస్టమ్ (అబోలిషన్) యాక్ట్, 1976" అనే చట్టం రూపొందించబడింది, ఆర్టికల్ 23, సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ఫర్ రిహబిలిటేషన్ ఆఫ్ బాండ్ లేబర్ 2021, బాండెడ్ లేబర్స్ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి, సంబంధిత అధికారులు బాండేడ్ లేబర్ సంబంధించిన పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్ళాలి, వెట్టిచాకిరి నిర్మూలన, నిర్భంద ఉచిత విద్య, బాండెడ్ లేబర్ సిస్టం చట్టం 1976 ప్రకారము అతిక్రమించిన వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు 2000 రూపాయలు జరిమానా, చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్:1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ రైట్స్, ప్రాథమిక హక్కులు మరియు విధులు మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కడప అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మరియు శైలజ, రెవెన్యూ అధికారులు, ప్యానల్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటరీలు, మేనేజ్మెంట్ మరియు కార్మికులు పాల్గొన్నారు.

# అట్లూరులో ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధా జన్మదిన వేడుకలు



ఆట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధా జన్మదినం సందర్భంగా ఆదివారం మండలంలోని రెడ్డిపల్లి వద్దనున్న పోలేరమ్మ గుడి వద్ద అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధా ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని సుదీర్ఘకాలం రాజకీయాలలో ఉంటూ బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు ప్రజాసేవ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ముడమాల బాలముని రెడ్డి, గోపాలస్వామి,రొండ మల్లికార్జున రెడ్డి, మాధవ రెడ్డి, పోలిరెడ్డి, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పిల్లలకి నులిపురుగుల నిర్మూలనకు ఆల్బండాజ మాత్రలు వేయించాలి



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ దినం ఫిబ్రవరి 10న తమ పిల్లలకి ఆల్బండాజ మాత్రలు వేయిం చాలని ఖాజీపేట మండల అభివృద్ధి అధికారి ఎం. వెంకటరమణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ అయేషా సుల్తాన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు పిల్లల తల్లిదండ్రుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయేషా సుల్తానా మాట్లాడుతు జాతీయ నులిపురుగుల నిర్మూలన ఈ నెల 10వ తేదీన 1 సంవత్సరం నుండి 19 సంవత్సరం వరుకు వయసు గల పిల్లలకి ఆల్బండా జోలు 400 ఎం, జి మాత్రలు వేయాలనీ, వయసు 1 నుండి 2 సంవత్సరం లోపు 1/2 టాబ్లెట్ 200. ఎం. జి. 2 నుండి 19 వయసు వరకు 400 ఎం.జి. వేయాలి అని తెలియజేశారు. నులి పురుగులు సోకిన పిల్లలు, కిశోర్ బాలలు వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారనీ రక్తహీనత,పోషకాలు లోపం, ఆకలి మందగించడం, నీరసం మరియు ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు వీరేచనలు, బరువు తగ్గడం. వంటి లక్షణాలు ఉంటాయి అని తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తప్పకుండా పిల్లలకు ఆల్బండాజోలు మాత్రలు వేయించాలన్నారు.ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం మాట్లాడుతూ పిల్లలకు నులిపురుగులు నిర్మలన వలన రక్తహీనత నివా రిస్తుంది, పోషకాలు మెరుగుపరుస్తుంది, చదువు పై ఏకగ్రత్త, నేర్చుకునే సామర్థ్యం పెంచు తుంది తద్వారా, స్కూల్ వెళ్లడం ఆసక్తి పెరుతుంది, పని చేయగలిగే సామర్థ్యం, ఉదొగ్య అవకా శలు పెరుగుతాయి అని తెలియచేశారు. కార్యక్రమంలో బాధ్య ఎంపిడిఓ వెంకటరమణ, డాక్టర్ అయేషా సుల్తానా, మండల విద్యశాఖాధికారి నాగరాజు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ , ఖాజీపేట వైద్యవిస్తరణాధికారి బి .నాగభూషణం మరియు వైద్య సిబ్బంది, ఆశ నోడల్ ఆఫీసర్, అరుణ కుమారి, సూపర్ విసర్స్, శోభన్ బాబు, కృష్ణ ప్రియ, ఏ ఎన్ ఎం శాంతమ్మ,, హేమలత,ఆశ. నూరజహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# అసంఘటిత కార్మికులకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి - సిపిఎం




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ పోరుమామిళ్ల లోని వివేకానంద భవనము నందు సిఐటియు ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్ యూనియన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాద్ మరియు ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ప్రధాన కార్యదర్శి రఫీ ఇరువురు సంయుక్తంగా మాట్లాడుతూ భవన నిర్మాణము మరియు ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారన్నారు. ఎలక్ట్రిషన్లు ప్రభుత్వ ద్వారా పొందిన గుర్తింపు కార్డులను ప్రతి సంవత్సరము రెన్యువల్ చేయించుకోవాలని,లేదా ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలని వారన్నారు. ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రమాదబీమా కల్పించాలని, అలాగే పూచికత్తు లేని సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఐటిఐ పూర్తి చేసిన ఎలక్ట్రిషన్లకు ప్రభుత్వం సబ్ స్టేషన్ లో ఉద్యోగాలు కల్పించాలని వారన్నారు.కార్మికులకు ప్రమాదబీమా 10 లక్షలకు పెంచాలని, సాధారణ మరణం చెందిన కార్మికునికి ఐదు లక్షల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పోరుమామిళ్ల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) కన్వీనర్‌గా షేక్ మాబు వలి, కోకన్వీనర్ గా కిరణ్ భాష, హుస్సేన్ పీరా సూరిబాబు రఫీ మల్లికార్జున ఇమ్రాన్ హుస్సేన్ పీరా మస్తాన్ భాష అల్లా మాలిక్ లను ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్లు వెంకటరెడ్డి చిన్న, హుస్సేన్ పీరా, భాష, మాబు, బాషా తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు

### పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిది - సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన భూమిరెడ్డి ఉమాదేవి





పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ఆదివారం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పులివెందుల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు 12,73,438 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పులివెందుల పట్టణం, పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన వివేకానంద రెడ్డి యాదవ్‌కి రూ. 1,06,901లు, ప్రశాంతి నగర్‌కు చెందిన చిన్న పల్లి నారాయణకు రూ. 3,00,000లు, వేంపల్లి మండలం బక్కన్న గారి పల్లి గ్రామానికి చెందిన ఆవుల మహేష్ బాబుకు రూ.1,07,682లు, వేంపల్లి గ్రామానికి చెందిన దక్కా మునీంద్రకు రూ.1,05,425లు, మన్నేరు నాగమునీకు రూ.76,000లు, తొండూరు మండలం మదూర్ గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి వీరారెడ్డికు రూ.40,000లు, నరెడ్డి రామాంజనేయరెడ్డికు రూ. 94, 957లు, లింగాల మండలం పెద్ద కూడాల గ్రామానికి చెందిన చిత్ర నాగలింగంకు రూ.81,662లు, చక్రాయపేట మండలం మహదేవపల్లి గ్రామానికి చెందిన కొప్పర్తి వెంకట కొండా రెడ్డికు రూ. 1,80,246లు, నల్లగారి వెంకట్‌రెడ్డికు రూ.1,33,600లు, సుంకిరెడ్డి ప్రసాద్ రెడ్డికు రూ.46,965లు చెక్కులను భూమిరెడ్డి ఉమాదేవి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలని, వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదా రంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని, పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందించడం జరుగుతుందని, మీ కుటుంబానికి ఆసరాగా ఇంటి పెద్దగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం చేస్తున్న గొప్ప మానవతావాది మన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, బాధిత కుటుంబాల తరపున సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరారెడ్డి టిడిపి నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన లేబర్ ఆఫీసర్, పులివెందుల ఇంచార్జ్ అల్లా బకాష్



వేంపల్లి మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు వారి సంక్షేమ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ బోర్డు నుండి గుర్తింపు కార్డులు ఇవ్వవలసిన ఇవ్వకుండా గత ఐదు సంవత్సరాల నుండి భవననిర్మాణ కార్మికులకు ఎటువంటి గుర్తింపు కార్డు రాకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పనిచేసేటప్పుడు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పటికీ వారికి ఎటువంటి పరిహారం అందకపోవడం వల్ల భవన నిర్మాణ కార్మికులు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. గత ఐదు సంవత్సరాల నుండి ఏపీ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన ఫలితంగా ఈరోజు అర్హులైన భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు జిల్లా లేబర్ ఆఫీస్ సంక్షేమ బోర్డు నుండి ఇవ్వడం జరిగిందన్నారు. ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా అధ్యక్షులు బి. రామాంజనేయులు, జిల్లా కోశాధికారి గారి నాగేశ్వరరావు, మాట్లాడుతూ జిల్లాలో భవనిర్మాణ కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టినటువంటి సంక్షేమ బోర్డు నుండి వచ్చే పథకాలకు సంబంధించి ఈ కార్డు వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని వారు నిర్మాణ కార్మికులకు తెలియజేశారు. ఇంకా ఎవరైనా గుర్తింపు కార్డు లేని వారు వెంటనే అప్లై చేసుకోవాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మ పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పథకం భవన నిర్మాణ కార్మికులకు ట్రైనింగ్ ఇచ్చి లోన్స్ ఇవ్వాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులు అని చెప్పి తెలియజేసినప్పటికీ అన్ని బ్యాంకులు ఇస్తున్నప్పటికీ ఒక ఎస్‌బిఐ బ్యాంకు మాత్రం ఇవ్వడం లేదన్నారు. వెంటనే ఎస్‌బిఐ అదికారులు బ్యాంకు రుణాల ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి, సుబ్బారావు, జమాల్ భాష, కిట్టయ్య, కాసిం, రామంజి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణం పనులు ప్రారంభం

### వైయస్ జగన్, వైయస్ అవినాష్ రెడ్డిల సహకారంతో భవన నిర్మాణం పనులు ప్రారంభం



పులివెందుల, మేజర్‌న్యూస్ : స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి. కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి రూ.2 లక్షలు అందజేసిన విరాళంతో నూతన భవన నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి.ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణం కొరకు దపాల వారిగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం మరియు సేవాసమితి కమిటీ బృందం వైయస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి, రామక్రిష్ణ రెడ్డి,శివగంగాధర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు బండారు రాజు, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్,మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం ఉద్దేశ్యం (మనది కాని బాధను భరించడమే మానవత్వం) పది మందిని చూడా లి అంటే కంటి చూపు ఉంటే చాలు... పది మందికి దారి చూపాలి అంటే ముందు చూపు ఉండాలి...అదే లక్ష్యంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి గత 15 సంవత్సరాలుగా 39 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు,జెఎన్‌టియూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు 39 మందిచే పాలీసెట్, ఏపిఆర్‌జేసీ ప్రవేశ పరీక్షల కోసం ఉచిత శిక్షణా తరగతులను (వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలలో) నిర్వహిస్తోందన్నారు. ఒక్క క్షణం వెలుతురు లేకపోతే చిమ్మ చీకట్లో వెలుగు కోసం వెతుకులాట... మరి అంధత్వంతో బాధ పడుతున్న అంధుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఏకైక లక్ష్యంతో... నేత్ర సేకరణ కేంద్రం వ్యయ ప్రయసాల కోర్చి బాడుగ గదులలో ఉంటూ... అంధత్వ నివారణ సమాజం కోసం అహర్నిశలు స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం కృషి చేస్తున్నదన్నారు. నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి కోసం ఉచిత శిక్షణా కార్యక్రమాలతో నిరుద్యోగ సమస్య తీవ్రత తగ్గించడానికి, విద్యార్థులకు మానసిక ఒత్తిడి, బాలికలకు, మహిళలకు ఆరోగ్యం పై అలాగే రక్తదాన శిబిరాలు, ఆరోగ్య, వైద్య శిబిరాలతో ఎనలేని కృషి స్నేహిత అమృత హస్తం సేవా సమితి చేస్తున్నదన్నారు. కరోనా లాంటి విపత్తులలో మేము సైతం అంటూ రెడ్ జోన్ నుండి కరోనా మృతదేహాల అంత్యక్రియల వరకు కుటుంబ సభ్యులను, ప్రాణాలు సైతం లెక్క చేయక అనుక్షణం ప్రజలకు వెన్నంటి ఉన్నది ఎవరో మీ అందరికి తెలుసు వారే స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం అని పేర్కొన్నారు. ఇలా పర్యావరణ కోసం ప్లాస్టిక్ నివారణ, మొక్కలు నాటడం, ఓజోన్ పొర సంరక్షణ కొరకు అవగాహనా కార్యక్రమాలు లాంటి ఎన్నో సామాజిక, ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవా సమితికి సొంత భవనం ఉంటే నిరుపేద యువతకు, బాలబాలికలకు మరెంత ప్రయోజనం చేకూరుతుందన్నారు.

## రామాలయంలో ముగిసిన భాగవతపఠనం



లింగాల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో కొలువై ఉన్న శ్రీరామ ఆలయంలో ఆదివారం చివరి రోజు భాగవత పఠనం ముగిసినది. ఈ కార్యక్రమాల్లో భాగంగా భక్తుల ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద నుండి స్వామివారి కళాశాలు ఎత్తుకొని భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భాగవత పండితులకు సన్మానం నిర్వహించారు. పులివెందుల రంగనాథ స్వామి క్యాలండర్లు ప్రదానం చేసారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భాగవత పండితులు గ్రామస్తుల ఆధ్వర్యంలో విజయవంతంగా ఈ కార్యక్రమం కొనసాగిందని తెలిపారు.

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్‌సిడిఎస్ అధ్యక్షులు సురేంద్రరెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందులలో వెంకటేశ్వర స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించుకోవటానికి వచ్చిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని కలిసిన రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఉయ్యాల నరసింహారెడ్డి మెమెంటో, రెడ్ల దినచర్ల పుస్తకం ఇవ్వడం జరిగింది. అలాగే త్వరలో ఏర్పాటు చేయబోవు ఉయ్యాల నరసింహారెడ్డి విగ్ర ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కోరడం జరిగింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించి కచ్చితంగా వస్తానని చెప్పడం జరిగింది. పేద రెడ్లు పడుతున్న ఇబ్బందులు గురించి, రెడ్లపై పెడుతున్న అక్రమ కేసుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ హోల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్‌రెడ్డి, రెడ్డి ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణ రెడ్డి సేవలు అభినందనీయం

### ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : బద్వేలు నియోజకవర్గం పరిధిలోని పోరుమామిళ్ల మండలం రామేశ్వరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముత్తుముల రామకృష్ణారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన రామకృష్ణారెడ్డి ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాలనే దేవాలయంగా, వృత్తినే దైవంగా భావించి ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తులను తీర్చిదిద్ది 41 సంవత్సరాలుగా విద్యా క్షేత్రంలో విశేష సేవలు అందించారని కొనియాడారు. ఎం.పి.పి.ఎస్ కలసపాడు, రామేశ్వరం పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది పాలకుల ప్రశంసలను అందుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో తనదైన ముద్రతో ప్రత్యేకతను చాటుకుని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గా ఉద్యోగ విరమణ చేస్తున్న రామకృష్ణారెడ్డిని అభినందించారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిధులు మండల నాయకులు ఉన్నత వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ రుగ్మతలపై రచయితలు కలం ఎక్కుపెట్టాలి

### ముగింపు సభలో శ్రీ పొట్టి శ్రీరాములు, ఆచార్య వెలుదండ నిత్యానందరావు



కడప, మేజర్‌న్యూస్ : సమాజంలోని రుగ్మతలను ప్రశ్నిస్తూ అభివృద్ధి దిశగా ప్రజలను సమాయత్తం చేయాల్సిన బాధ్యత రచయితలపై ఉందని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. కడప నగరంలోని ఐఎంఏ హాల్లో వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ' వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం – రాయలసీమ భాగస్వామ్యం' అనే శీర్షికతో 2వ సాహిత్య సాంస్కృతిక మహసభలలో సాయంత్రం ముగింపు సభ కేతు విశ్వనాథరెడ్డి సాహిత్యవేదికపై నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు ప్రసంగిస్తూ సాహిత్య సంఘాలు ప్రజల్లో సాహితీ పిపాసను పెంచాలని, ప్రాంతీయ అభివృద్ధి నిమిత్తం చైతన్య స్పృహ రేకెత్తించాల్సిన అవసరం ఉందన్నారు. పాలకులకు సరైన మార్గనిర్దేశం చేయడానికి మరింత ఉత్సాహంతో సానుకూల దృక్పథంతో సాహిత్య సంఘాలు కృషి చేయాలని అన్నారు. సభాధ్యక్షులు, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ అస్తిత్వాన్ని చాటిచెప్పేలా ఈ రెండు రోజుల మహా సభలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. రాయలసీమకు చెందిన భాష, చరిత్ర, సాహిత్యం, సంస్కృతి అంశాలపై అనేక పరిశోధన పత్రాలు సదస్సుల ద్వారావెలుగు చూశాయన్నారు. విశిష్ట అతిథి, సంఘం గౌరవ సలహాదారులు అలపర్తి పిచ్చయ్య చౌదరి మాట్లాడుతూ పేరుకు రాయలసీమ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఇతర రాష్ట్రాల నుంచి కూడా కవులు, కళా కారులు పాల్గొనడం, రాయలసీమ ఘనతను చాటడం హర్షణీయమన్నారు. సంఘం కోశాధికారి డా. కొప్పోలు రెడ్డి శేఖర్రెడ్డి స్వాగతం పలుకగా సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు. డా.జానమద్ది హనుమచ్ఛాస్త్రి సభావేదికపై జరిగిన సదస్సుకు మైనార్టీ కార్పొరేషన్ ఈడీ డా. వల్లూ రు బ్రహ్మయ్య అధ్యక్షత వహించగా కమర్షియల్ టాక్స్ అసిస్టెంటు కమిషనర్ మోరగుడి వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు సాహిత్య విమర్శ వికాసం – రాయలసీమ కృషి అనే అంశంపై డా.ఎన్.విజయభాస్కర్, రాయలసీమ సాహిత్యం – రాయలసీమ భాష అనే అంశంపై డా. చింతకుంట శివారెడ్డి, రాయ లసీమ – జానపద సాహిత్యం అనే అంశంపై డా. వెల్లాల వెంకటేశ్వ రచారి పత్రసమర్పణ చేశారు. సంఘం సభ్యులు డా. తవ్వా వెంకటయ్య సమన్వయం చేశారు.పి. రాజగోపాల నాయుడు సభావేదికపై జరిగిన సదస్సునకు రాజంపేట స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ అధ్యక్షత వహించగా, పోతన సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి ముమ్మడి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా, ప్ర ముఖ రచయిత కె.వి.రమణారెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. రాయలసీమ – స్త్రీవాద సాహిత్యం అనే అంశంపై డా. పెద్దిరెడ్డి నీలవేణి, రాయలసీమ నాటక సాహిత్యంపై డా. కొప్పోలు రెడ్డిశేఖర్రెడ్డి, రాయలసీమ– అవధాన సాహిత్యం అనే అంశంపై ఆముదాల మురళి, రాయలసీమ బాలసాహిత్యం అనే అంశంపై డి.కె.చదువుల బాబు పత్రస మర్పణ చేశారు. డా. అనుగూరు చంద్రశేఖర్రెడ్డి సభా సమన్వయం చేశారు.నీలం సంజీవరెడ్డి సభావేదికపై జరిగిన కవిసమ్మేళనానికి గోసుల వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా బాబుల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేదికపై శతాధిక కవి సమ్మేళనంలో కవులు కవితాగానం చేశారు. సంఘం కార్యదర్శి డా. భూతపురి గోపా లకృష్ణ శాస్త్రి సభా సమన్వ యం చేశారు.బుడ్డా వెంగల్ రెడ్డి సభావేదికపై జరిగిన సదస్సుకు లోమటి వివేకానందరెడ్డి అధ్యక్షత వహించగా డా. పల్లా కృష్ణ ముఖ్య అతిథిగా, ఆత్మీయ అతిథులుగా మిరియాల శివగణపతి దర్పణం శ్రీనివాస్ పాల్గొన్నారు. రాయలసీమ పత్రికా రంగం పై డా. తుమ్మలూరు సురేష్ బాబు, రాయలసీమ సినిమాపై భూమిరెడ్డి స్వరూపరాణి, రాయలసీమ సంస్కృతి, సంప్రదాయాలు అనే అంశంపై పుట్టా ఓబులేసు పత్రాలను సమర్పించారు. డా సిద్ధమూర్తి రాజగోపాల్ రెడ్డి సమన్వయం చేశారు. వేమన, సుమతి, భాస్కర శతకాలలో పద్యపఠన పోటీల విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

## నూలి పురుగులు నివారణపై ర్యాలీ



వేంపల్లె, మేజర్‌న్యూస్: నూలి పురుగులు నివారించాలంటూ వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆదివారం తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నూలి పురుగుల దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని పురవీధుల గుండా వైద్య ఆరోగ్య సిబ్బంది కడుపులో ఉన్న నూలి పురుగులను నివారించేందుకు మందులు వాడాలని నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్వాతి సాయి, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసాలు మాట్లాడుతూ సోమవారం నాడు నూలి పురుగుల నివారణకు అల్బెండాజోల్ మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పిల్లల నుండి పెద్దల వరకు అల్బెండాజోల్ మందులు వాడవచ్చు అన్నారు. గత మాసంలో జరిగిన మాఫ్అఫ్‌డేలో గైహజరు అయిన పిల్లలకు అల్బెండాజోల్ 400 ఎంజి మాత్రాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. 1నుండి 19 సంవత్సరాలు వయసు కలిగిన విద్యార్థులు అందరికి ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు కాబట్టి ప్రతి ఒక్కరూ నూలి పురుగుల నివాంణకు సహకరించాలని కోరారు. విద్యార్థులు మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రాలను మింగాలని కోరారు. కాబట్టి విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఓ ఫక్రుద్దీన్, సూపర్ వైజర్ వెంకట లక్ష్మి, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## విద్యా విధానంలో విజయ ఢంకా మోగిస్తున్న మహాత్మాగాంధీ స్కూల్






సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : విజయవాడలో జరిగిన స్టేట్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్‌లో మహాత్మా గాంధీ పాఠశాల స్టూడెంట్ కె.లక్ష్మిహిమవర్శినీ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించింది. అలాగే అబాకస్ నేషనల్ లెవెల్‌కి అర్హత సాధించింది. ఇందుకుగాను పాఠశాల కరస్పాండెంట్. జి.చిన్న హరికుమార్, పాఠశాల ఉపాధ్యాని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శన





పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. శ్రీ కోలా ప్రసాద్ వారి సహకారంతో మాస్టర్ సూర్య, సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అదివో అల్లదివో శ్రీహరివాసము అంటూ సాగే ఈ పాటతో మొదలై గోదారి గట్టు మీద రామ సిలకవే, ఎక్కూ బండెక్కు మావా, లాలాగూడా లంబడి పిల్లా, అలిబిల్లి సోకులాడి సిట్టమ్మి తదితర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు మాస్టర్ సూర్య, పరిపాలనా అధికారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సాయినాథ్‌శర్మకు అపూర్వ ఘన స్వాగతం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాగాయపల్లి గ్రామంలో వైస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు కమలాపురం నియోజక వర్గం ప్రజానాయకుడు నిరుపేదల సేవకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మకు ఆయన అభిమానులు ఆత్మీయులు ఆదివారం అపూర్వ ఘన స్వాగతం పలికారు. గ్రామంలో అబ్బిరెడ్డి మాధవరెడ్డి నూతన గృహప్రవేశంకి ఆయన ఆహ్వానం మేరకు నాగయపల్లె గ్రామానికి సాయినాథ్ శర్మ విచ్చేసారు. గ్రామంలోకి సాయినాథ్ శర్మ రాగానే గ్రామ శివార్ల నుంచి ఆయన అభిమానులు భారీ సంఖ్య లో బాజా బజంత్రీలతో మేళ తాళలతో కనీవిని ఎరుగని విధంగా బాణసంచ పేల్చుతూ అత్యంత ఉత్సాహంతో ఊలలు కేరింతలు కొడుతూ ఆహ్వానం పలికారు. ప్రతి ఒక్కరిని సాయినాథ్ శర్మ పేరు పేరున పలకరించడం అందరిని ఆకట్టుకుంది.గ్రామం లో మాధవ రెడ్డి ఆయన బంధువులు ఆత్మీయులు చూపిన అభిమానం మరువలేనిదన్నారు. కష్టం కాలం లో వెన్నంటి ఉన్న వారికి తాను ఋణపడి ఉంటానన్నారు. రాళ్ళ పల్లి బాలకృష్ణా రెడ్డి, గ్రామానికి చెందిన పెద్ద పుల్లారెడ్డి నడిపి పుల్లారెడ్డి రామమోహన్ రెడ్డి ఓబుళరెడ్డి తుమ్మలూరు హరి సూరి సుబ్బరాయుడు భారీ సంఖ్య లో ప్రజలు నాయకులు సాయినాథ్ శర్మ తో కలిసి మాట్లాడి నియోజకవర్గ పరిస్థితులను చర్చించారు. కష్ట సమయంలో తమకు తోడుగా ఉన్నవారి వెంట తాము నడుస్తామని వారు సాయినాథ్ శర్మకు భరోసా కల్పించారు.

# కలసపాడు ఆర్సీఎం చర్చిలో కోలాటం కళాకారునికి సన్మానం



కలసపాడు, మేజర్‌న్యూస్: కడప మేత్రాసనం కలసపాడు విచారణ. రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చిలో హృదయ పేట గ్రామానికి చెందిన, సగిలి. భజన పుల్లయ్య అల్లుడైన ముండ్లపాటి, ప్రసాద్ రావు ను ఇటీవల రవీంద్ర భారతిలో లలిత కళాభిరామాపించం సంస్థ చైర్మన్ గొల్లపల్లి, జయన్న, ఇచ్చిన అవార్డు ను పురస్కరించుకొని నేడు కలసపాడు విచారణ గురువులైన కొత్తపల్లి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్ సగిలి భాస్కర్ గురువుల చేతుల మీదుగా, శాలువా తోను పూలమాల తోనూ విశ్వాసుల సమక్షంలో గౌరవించారు. ఈ సందర్భంగా గ్రహీత ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఇక్కడ నిలబడి ఈ సన్మానం స్వీకరించే అర్హత ఒక్క మా గురువు రాష్ట్ర వార్డు గ్రహీత శ్రీ, ఎస్. భజన పుల్లయ్య గారిదే అని తెలిపారు. వారి ఆశీర్వాద ఫలితంగా ఇంకా అనేక గ్రామీణ ప్రాంతాలలో క్రైస్తవ, మరియు హిందూ సంప్రదాయ పద్ధతిలో భజన కోలాటాలు నేర్పిస్తూ, అడుగంటి పోతున్న జానపద కళలను ముందుకు తెచ్చే విధంగా, ప్రతి ఒక్కరు కళాకారులను ఆదరించి, తగిన సూచనలు, సలహాలు, ప్రోత్సాహం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విచారణ ఉపదేశి గుడిమే ఇసాక్, గురప్ప జేమ్స్ రాజు జోజి వెంకటేష్, పిసిసి నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో ఉరి వేసుకున్న యువకుడు

## కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణం కొత్త వీధిలో నివాసం ఉంటున్న లక్కినేని కిరణ్ 40 సం"లు మద్యం మత్తులో శనివారం అర్ధరాత్రి తన ఇంటిలో ఉన్న ఫ్యానుకు ఉరి వేసుకుని చనిపోయినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పోరుమామిళ్ల మండలం ఈదుల్లపల్లె గ్రామవాసి లక్కినేని కిరణ్ ప్రస్తుతం పట్టణంలోని కొత్త వీధిలో నివాసం ఉంటున్నాడు. శనివారం అర్ధరాత్రి మద్యం మత్తులో తన ఇంటిలో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకొని చనిపోయినట్లు అతని భార్య ఈరి సునీత ఫిర్యాదు మేరకు ఎస్సై కొండారెడ్డి ఆదివారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



అట్లూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ, కడప జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవిత ఆదివారం బద్వేల్ నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా అట్లూరు మండలం టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి బద్వేల్ లోని టిడిపి కార్యాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ప్లాంట్ ను అందజేశారు రాష్ట్ర రాజకీయాల్లోకి ప్రవేశించిన అనంతరం తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న మంత్రి సవితకు శుభాకాంక్షలను తెలియజేశారు

# ముగ్గురు జూదరులు అరెస్ట్



వేంపల్లి, మేజర్‌న్యూస్: వేంపల్లి పట్టణం పరిదిలో ఉన్న చింతలమడుగు పల్లి గ్రామ సమీపంలో జుదమాడుతున్న ముగ్గిరి పై కేసు నమోదు చేసినట్లు వేంపల్లి ఎస్సై రంగారావు తెలిపారు. ఆదివారం సాయంత్రం పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్ లో విలేకరుల ఎదుట హాజరుపరిచారు.సిఐ సురేష్ రెడ్డి ఆదేశాల మేరకు జూదమడుతున్న ముగ్గురిని పట్టుకొని వారినుండి 6100 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రంగారావు తెలిపారు.,

# నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప, మేజర్‌న్యూస్: ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీక రించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను నేడు సభాభవన్‌లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీ ల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సి పల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విష యాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యా లయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవ చ్చునన్నారు. అలాగే డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమ వారం ఉదయం 9.30 నుండి 10.00 గంటల వరకు జరుగు తుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# టిడిపి కార్యకర్తలను పరామర్శించిన తెదేపా మండల నాయకులు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన రేఖలకుంట పంచాయతీ జెడ్.కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెరుగు నాగేంద్ర పెరుగు గోపాల్‌ను ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి గౌరవ శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివారెడ్డి, మేకల సుధాకర్ పూజా శివ, లగసాని గంగరాజు, నాగయ్య, పుట్టాల శివ రామాంజనేయులు, పరామర్శించారు. సందర్భంగా వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆశించారు.

## కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా 14 నుండి 20 వరకు ఆందోళన కార్యక్రమాలు



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజావ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని వామపక్ష పార్టీలు కోరాయి. అఖిల భారత వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా ఈ నెల 14 నుంచి 20 వరకూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు వామపక్ష పార్టీలు పిలుపు నిచ్చాయి. జిల్లా కేంద్రంలో జరుగు ధర్నాలు, నిరసనలు, ప్రదర్శనలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు జరిపి నిరసన తెలపాలని కోరాయి. ఈ మేరకు ఆదివారం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్. నరసింహులు, సిపిఐ (ఎంఎల్ )బరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు నాయకులు మావులూరి విశ్వనాథ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్లో కొనుగోలు శక్తి కుచించుకు పోయినందున ఆర్థిక వ్యవస్థలో తగ్గిన డిమాండ్ సమస్యను పరిష్కరించడానికి బదులు అందుకు విరుద్ధంగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇస్తోందని పేర్కొన్నారు. ఖర్చుల్లో కోత పెట్టడం గర్హనీయమని, నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని తెలిపారు. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు గతేడాది కంటే బాగా తగ్గిపోయిందన్నారు. అవసరం ఉన్నప్పటికీ ఉపాధిహామీ పథకానికి నిధులు అదనంగా కేటాయించలేదని, ధరల పెరుగుదల, జిఎస్‌టి పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికవర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందని పేర్కొన్నారు. ప్రజావ్యతిరేక బడ్జెట్‌పై ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వామపక్ష పార్టీలు నిర్ణయించాయని వివరిం చారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయిస్తూ చట్టబద్ధమైన హామీ కల్పిం చాలని, వ్యవసాయ మార్కెటింగ్‌పై జాతీయవిధానము సాయి దాను ఉపసంహరించాలని కోరాయి. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా చేపట్టే ప్రభుత్వరంగ ప్రైవేటీకరణ చర్యలను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటురం గానికిబదలాయించడాన్ని ఆపాలని, బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డిఐలనుఉపసంహరించాలని కోరాయి. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయిం పులను 50 శాతం పెంచాలని డిమాండ్ చేశాయి. పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టాలని, వృద్ధాప్య పెన్షన్లు, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలకోసం కేంద్ర కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశాయి. ఆరోగ్య రంగ కేటాయింపులను జిడిపిలో మూడు శాతానికి, విద్యా రంగానికి ఆరు శాతానికి కేటాయింపులు పెంచాలని కోరాయి. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఆహార సబ్సిడీని పెం చాలని, ఎస్సి, ఎస్టి సంక్షేమానికి, మహిళా శిశు సంక్షేమానికి, ఐసిడిఎస్‌కు కేటాయింపులు, స్కీమ్ వర్కర్లకు ఇచ్చే గౌరవ వేతనాల్లో కేంద్ర వాటాను, రాష్ట్రాలకు నిధుల బదిలీని, కేంద్ర ప్రాయోజిత పథకాలకు నిధులు పెంచాలనికోరాయి.రాష్ట్రాలతోపంచుకునేవిభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను సర్ ఛార్జీలను రద్దు చేయాలని కోరారు.

## మధ్యతరగతి సీనియర్ సిటిజన్లకు బడ్జెట్-2025లో ఊరట




– అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్–2025లో మధ్యతరగతి సీనియర్ సిటిజన్లకు ఊరటనిచ్చిందని సీటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాల కృష్ణ పేర్కొన్నారు.ఆదివారం స్థానిక జి.ఆర్.టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఏపి సీటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సమావేశాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు మునిగోపాలకష్ణ అధ్యక్షత వహించగా కార్యదర్శి కరుణాకర్,కోశాదికారి ఉస్మాన్ సాహెబ్,ఆర్గనైజర్ కృష్ణమూర్తి,సలహదారులు ప్రొఫసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది.ఇందులో భాగంగా అధ్యక్షులు ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ స్వర్గీయ అంకిరెడ్డి, రాజగోపాల్,వాసు దేవయ్యలకు శ్రద్ధాంజలి ఘటించారు.అలాగే 2025 – 26 బడ్జెట్ నందు ఆర్థక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మధ్య తరగతి సీనియర్ సిటిజన్లకు ఆదాయ పరిమితిని 12 లక్షలకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.కావున 90శాతం మంది విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు ఇది ఒక వరంగా భావించవచ్చునన్నారు. 70 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులకు ఆయుష్మాన్ యోజన పథకము ఒక వరమని చెప్పారు.5 లక్షల వరకు ఫ్రీ హెల్త్ ఇన్సూరెన్స్ (ఉచిత ఆరోగ్యభీమా) వలన 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్స్ లబ్ధి చేకూరుతుందని గుర్తు చేశారు. ప్రొఫసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమస్యలను పరిష్కరిం చుచున్నామని చెప్పారు.డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు మాట్లాడుతూ కనువిప్పు లఘుచిత్రం 32 వేల మంది ప్రేక్షకులు విక్షించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రచయిత టియస్ఏ కృష్ణమూర్తి మాట్లాడుతు “అనా” టీ నవల మొక్క ఆవశ్యకతను వివరించారు.అసోసియేషన్ ఉపాధ్యక్షులు జగన్మోహన్ మాట్లా డుతూ నవల రచయిత టిఎస్ఏ కృష్ణమూర్తి సేవలను అందులో సన్నివేశాలు గత జ్ఞాపకాలు గుర్తు చేశాయని కొనియాడారు.ఈ సమావేశంలో నాగరాజు, ధనలక్ష్మి,కృష్ణమూర్తి,ప్రేమ,రాజేంద్ర సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు.

## చైతన్య సంస్థకు రెండు క్వింటాళ్ల బియ్యం వితరణ

– డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి – స్వచ్ఛంద సంస్థలకు తనసహకారం ఎల్లప్పుడూ ఉంటుంది




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థకు తమ ఆర్థిక స్థోమత మేరకు సహాయ, సహకారాలను అందిస్తామని ఏబిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ప్రకటించారు.ఆదివారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించి ముత్తు ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల భోజనాల కోసం రెండు క్వింటాళు బియ్యాన్ని అందజేశారు.అదేవిధంగా ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధుల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను కొనియాడారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లా డుతూ మనిషి పుట్టుక సాధారణమని వారి మరణం మాత్రం చరిత్రలో నిలిచి వుండాలని ఆకాంక్షించారు.ఆ విధంగానే మనమంతా సమాజంలో మెలగాలని పిల్లలకు హితవు పలికారు.సంస్థ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ అప్పినపల్లి భాస్కరాచారి ప్రతి సంవత్సరం అనవాయితీగా జన్మదిన వేడుకలను సంస్థ పిల్లలు మధ్య జరుపుకోవడమే కాకుండా సంస్థ అవసరాలను గుర్తించి విరివిగా సహాయ పడుతుతున్నారని పేర్కొన్నారు. మానవత్వానికినిలువెత్తునిదర్శనం అప్పినపల్లి భాస్కరాచారి అని కొనియాడారు.ఇలాగే ఆయన సహకారం కొనసాగించాలని ఆకాంక్షించారు.సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ అప్పినపల్లి భాస్కరాచారికి సంస్థ జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోఏబిసి ఫౌండేషన్ అప్పినపల్లిభాస్కరాచారి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,కోశాధికారి పట్నం గిరిజమ్మాల్, సంస్థజనరల్‌సెక్రెటరీ ఏ.కవితరాణి, చిన్నారులు ఆనంద వృద్ధాశ్రమ వృద్ధులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

– శస్త్రచికిత్సలకు 6 మంది ఎంపిక

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం బి.కొత్తకోట పట్టణం,రంగసముద్రం రోడ్డు,శ్రీచైతన్య చిల్డ్రన్స్ అకాడమీ నందు నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ వైద్య శిబిరంలో రొమ్ము,గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య నిపుణులు నుంచి స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ, ప్రోస్టేట్ క్యాన్సర్,సర్వైకల్ క్యాన్సర్ పరీక్షలు నిర్వహిం చాలని తెలిపారు.ఇందులో 6 మంది క్యాన్సర్ పాజిటివ్ కాగా హాస్పిటల్ నందు ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని డాక్టర్ కిరణ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది డాక్టర్ కిరణ్, హరీష్ లోకేష్ బి.కొత్తకోట మెడికల్ ఆఫీసెర్ డాక్టర్ కిరణ్ కుమార్,మాజీ సర్పంచ్ కుడుము శ్రీనివాసులు,కనకంటి ప్రసాద్,రాజా, సురేంద్ర బాబు, కుడుమురంజిత్,దేవుడునాగరాజ్,గిరిస్వామి ,భోజనవసతి మైక్ సెట్ కురబ ప్రకాష్ బాబు,చైతన్య స్కూల్ చైర్మన్ కేశవ రెడ్డి స్థలం ఇచ్చి సహకరించారు.యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్,హరీష్,మున్నా,రెడ్డి బాషా, జి.రవి శ్రీనివాసులు,భావాజన్,మౌని,నాని పాల్గొన్నారు.





## పల్లె నుండి చిత్ర సీమలో డిస్ట్రిబ్యూటర్ వరకు సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ప్రతిభను పెట్టుబడిగా పెట్టి ఎదిగిన మంచిమనసున్న మనిషి

**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఒకరు ఉన్నత స్థాయికి ఎదగాలి అంటే చదువు ప్రాముఖ్యం కాదు ప్రతిభ ఉంటే దేనినైనా సాధించవచ్చు నిరూపించి తెలుగు చలనచిత్ర పరిశ్రమలో డిస్ట్రిబ్యూటర్ స్థాయికి ఎదిగి ఎందరోకో ఆదర్శప్రాయం కావడమే కాకుండా తెలుగు చలనచిత్ర మండలి సెక్రటరీగాను బాధ్యతలు నిర్వర్తిస్తూ తనదైన శైలిలో వెళు తున్నాడు వివరాల్లోకి వెళితే రాజుగుంట గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో నాన బాల వేణుగోపాల్ చిన్న నరసమ్మ లకు జన్మించిన ఇతను చిన్నతనమునుంచే ఏదో సాధిం చాలని ఆలోచన కలిగి ఉండేవాడు స్నేహితులు బంధుమిత్రులు సహకారంతో హైదరాబాద్ కి వెళ్లి ఎన్నో ప్రయత్నాలు చేసి అనేక కష్టనష్టాలను ఎదుర్కొని ఒక చిన్న ఉద్యోగం నుంచి జీవితాన్ని ప్రారంభించి తోటి స్నేహితులకు అనేక విధాలుగా సహకరిస్తూ తను ప్రతిభా చాతుర్యముతో ఆ రంగంలో నేడు డిస్ట్రిబ్యూటర్ స్థాయికి ఎదగడం ఇటీవల పుష్ప టు ఫంక్షన్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేతుల మీదుగా మెమొంటోని స్వీకరించడంతో సొంత గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి అలాగే సొంత గ్రామానికి మంచి చేయాలని ఆలోచనతో రాజకీ యాలలో కూడా ప్రవేశించి తన స్నేహితుడు సహచరుడు ఆప్త మిత్రుడు గుత్తి నరసింహ తో కలిసి అనేక రకాలుగా ప్రత్యక్షంగానూ పరోక్షంగా సహాయం చేస్తూ అందరి ప్రేమకుఅభిమానపాత్రుడయ్యాడునరసింహ సర్పంచిగాను నాగార్జున ఎంపీటీసీ గాను రాజుగుంట గ్రామానికి ఎంతో సేవ చేశారు చేస్తున్నారు నాగార్జున ముక్కుసోటి స్వభావం ఉన్నది ఉన్నట్లు మాట్లాడే తత్వం నిజంగా కష్టాలలో ఉన్నారు అని తెలిస్తే వారికి ఆర్థికంగా కూడా సహాయం చేశాడు అని ఆ గ్రామ ప్రజలు అనుకుంటుంటారు తన మాటలకు కొంచెం కఠినంగా ఉం డొచ్చేమో కానీ వ్యక్తిత్వం మాత్రం చాలా మంచిదని ప్రజలు చర్చించుకుం టున్నారు ఇటీవల కొన్ని సంవత్సరాల నుంచి రాజు గుంట ఆనంపల్లి చెర్లోపల్లి గ్రామాలలో ఎవరికి ఆరోగ్య సమస్యలు తలెత్తి తిరుపతి లాంటి ప్రాంతాలకు వెళ్లాలంటే కచ్చితంగా నాగార్జున వారికి అనేక విధాలుగా సహకరించి హాస్పి టల్ యాజమాన్యంతో మాట్లాడి వారికి చికిత్స రీత్యా మరియు ఆర్థికపరంగా కూడా అనేక విధాలుగా ఫీజుతగ్గించే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది గిరిజన వాసులకు అయితే ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయించి తన సహచరులతో కలిసి అనేక విధాలుగా ఆర్థికంగా కూడా ఎక్కువ భాగం తను తన స్నేహితులు గ్రామస్తులు భరించిఆ కుటుంబానికి ఎంతో సహాయం చేశారు చిట్వేలి టౌన్ కుమ్మరి వీధికి చెందిన ఓ వ్యక్తికి యాక్సిడెంట్ అయి పరిస్థితులు క్రిటికల్ గా ఉంటే తను ఎక్కడోఉన్నప్పటికీరాత్రి12గంటలసమయంలోకూడాఅందుబాటులోకి వచ్చి హాస్పిటల్‌యాజమాన్యంతోమాట్లాడివారికిఅనేక విధాల సహకరించినాడు ఇలా చెప్పుకుంటూపోతేఅనేకసంఘటనలుఉన్నాయిఏదిఏమైనప్పటికీ రాజు గుంటగ్రామానికిరాష్ట్రస్థాయిలో కచ్చితంగా చలనచిత్ర రంగంలో గుర్తింపు వచ్చింది

# ఎంఆర్‌పిఎస్ కలికిరి మండలం ఇన్చార్జిగా ఆంజనేయులు



**కలికిరి మేజర్ న్యూస్ :** ఎం ఆర్ పి ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, నూతన గ్రామ కమిటీని కలికిరి మండలం, పత్తెగడ గ్రామం తిమ్మారెడ్డి మాదిగపల్లిలో ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి నూతన గ్రామ కమిటీ ని కలికిరి మండల సీనియర్ నాయకులు మంద గురుప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణయ్య సమక్షంలో కమిటీ వేయడం జిగిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిదుడ్డు రామకృష్ణ మాదిగ, కమిటీ నిర్వహణ పర్యవేక్షకులుగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జిగండికోట వెంకటేష్ మాదిగ, కో ఇన్చార్జులు ముల్లంగి రెడ్డప్ప అమరాల వెంకటరమణ మరియు మండల ఇన్చార్జిలు నాయకులు విచ్చేశారు . గ్రామ కమిటీకలికిరి మండల ఇంచార్జ్ మరియు తిమ్మారెడ్డి గారి పల్లి గ్రామ అధ్యక్షుడు మంద ఆంజనేయులు, ఉపాధ్యక్షులు జల్లా పవన్ కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి: మంద మహేష్ మాదిగప్రచార కార్యదర్శి మంద నరేష్ మాదిగ కోశాధికారి మంద శ్రీనివాసులు మాదిగ కార్యదర్శి జిల్లా జయకుమార్ మాదిగ సహాయ కార్యదర్శి వడ్డేపల్లి భరత్ కుమార్ కార్యవర్గ సభ్యులు మంద సుధాకర్ మాదిగ,వరగాని నరేష్ మాదిగ,తేజ మాదిగ,జల్లా వినోద్ కుమార్ మాదిగ, మంద సుబ్రహ్మణ్యం మాదిగ పై నున్న గ్రామ కమిటీ సభ్యులుగాఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్య సాధనలో భాగంగా మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఉద్యమ నిబంధన ల మేరకే నూతన కమిటీలు పనిచేయాలని అదేవిధంగా కలికిరి మండలంలో ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి నూతన నాయకత్వాన్ని కమిటీ లని బలోపేతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ నాయకులు సంగీతం రవిశ్వరయ్య, వాల్మీకిపురం మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంత బాలకృష్ణ, కలికిరి మండలం ఎంఎస్‌పి నాయకులు రెడ్డప్ప, డప్పు కళాకారులు పాల్గొన్నారు

# వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

ఎస్సై ముత్యాల శ్రీనివాసులు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం భైరవ గుట్ట వద్ద ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం వాహనాలు తనిఖీ నిర్వహించారు అందులో భాగంగా పత్రాలు లేని వాహనాలకు హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు వివరించి సురక్షితంగా వెళ్లాలని తెలియజేశారు

# పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలకేంద్రమైన సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1987-88 బ్యాచ్ లో 10వ తరగతి చదువు కున్న పూర్వపు విద్యార్థుల అపురూప కలయిక సమావేశ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించి వారు వారి పిల్లల స్థితిగతులను వివరించారు. అనంతరం పూర్వపు ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు మాట్లాడుతూ నేను సిద్దవటంలో హైస్కూల్లో పనిచేయడం చాలా సంతోష పడ్డానన్నారు. ఇది మా అవ్వగారి ఊరు అని, నాతో పాటుగా పనిచేసిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు సహకరించారన్నారు. దీంతో తాను పాఠశాల అభివృద్ధి చేయాలని తోటి ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పడంలో, వారిని క్రమశిక్షణలో పెట్టడంలో వారు బాగా సహకరించారన్నారు. పాఠశాలలో పచ్చదనాన్ని పెంపొందించానన్నారు. అప్పటి విద్యార్థులు కల్లాకపటం లేని విద్యార్థులు అందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువగా పాఠశాలకు వచ్చేవారని, వారికి అపద్దాలు, మోసాలు చేయడం తెలియదన్నారు. అటువంటి విద్యార్థులకు ఉపాధ్యాయులతో చదువు చెప్పించడంతో చాలామంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణతో కూడిన విద్య ఉండేదన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులకు భయం, భక్తి ఉండేదన్నారు. దీంతో ఎంతో మంది విద్యార్థులు ప్రయోజకులై గొప్ప, గొప్ప పదవుల్లో, ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. ప్రస్తుతం



ప్రవేటు పాఠశాలలు ఎక్కువగా ఉన్నాయని, విద్యా వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల విద్యార్థులను దండించలేని పరిస్థితి నెలకొంద´న్నారు. మారిన టెక్నాలజీ కారణంగా విద్యార్థులు సెల్ పోన్లు, ఇంటర్ నెట్లకు అలవాటు పడి చేడు వ్యసనాలకు బానిలసలు అవుతున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు సమాజంలోవారిపిల్లలకుక్రమశిక్షణనేర్పించిమంచిపౌరులుగా తీర్చి దిద్దాలన్నారు. పూర్వపు ఉపాధ్యాయులు బాలగిరివిరెడ్డి, సిద్దారెడ్డిలు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులను తాము కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం పూర్వపు ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు, ఉపాధ్యాయులతో పాటు స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు ను విద్యార్థులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించిజ్ఞాపికను అందజేశారు. అనంతరం పూర్వపు విద్యార్థులు పాఠశాలకు వేయిలీటర్లవాటర్ట్యాంకును ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములుకు అందజేశారు.